క్లుప్తంగా

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా


రోగులను పరామర్శిస్తున్న అరుకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం

పాడేరు రూరల్(హుకుంపేట): ఆపదలో ఉన్న వారిని తోడుగా ఉంటానని అరుకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. ఆయన స్థానిక జిల్లా ఆస్పత్రిని సోమవారం సందర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పెదబయలు మండలం కొరవంగి సెగ్మెంట్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు కె.మాధరావుతో పాటు పలువురు రోగులను ఆయన పరామర్శించారు. గిరిజనులకు అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా సరే నెరుగా తనుకు ఫోన్ ద్వారా సమాచారం అందించవచ్చన్నారు. ఆయనతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారయణ, హుకుంపేట మాజీ ఎంపీపీ బత్తిరి రవిప్రసాద్, నాయకుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాసకొండ బాలచెల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం


అమ్మవారి ఆలయం వద్ద భక్తులు

జి.మాడుగుల: ఆంధ్రా–ఒడిశా రాష్ట్ర సరిహద్దు గిరిజన ప్రాంత మద్దిగరువు గ్రామ సమీపంలో వెలసిన రాసకొండ బాలచెలమ్మ అమ్మవారి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జి.మాడుగుల–పెదబయలు మండలాల సరిహద్దు ప్రాంతం రాసగుహలో కొలువై ఉన్న శ్రీ బాలచెల్లమ్మ తల్లికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఘటాలను డప్పు వాయిద్యాలతో ఊరేగించి, ప్రతిష్టించి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు బారులుదీరారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని వాలీబాల్, క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాత్రిళ్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మద్దిగరువు, బొయితిలి గ్రామాల్లోని అమ్మవారి ఉత్సవాలను మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది.

జీడితోట దగ్ధం


దగ్ధమైన తోట వద్ద బాధిత రైతు కామేష్ కుటుంబం

కొయ్యూరు: రాజేంద్రపాలెం పంచాయతీ జోగంపేటలో గెమ్మెలి కామేష్‌కు చెందిన ఎకరా 22 సెంట్ల జీడిమామిడితోట సోమవారం దగ్ధమైంది. నిప్పు ఎవరు పెట్టారో తెలియకపోయినా పూర్తిగా కాలిపోయింది. కుటుంబంలో ఏడుగురు ఆ జీడితోటపై ఆధారపడి బతుకుతున్నామని బాధితుడు కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తోట మినహా మరే ఆధారం లేదన్నారు. ఇప్పుడు తోట కాలిపోవడంతో కుటుంబం మొత్తం రోడ్డున పడ్డామని వాపోతున్నారు. మళ్లీ ఇలాంటి తోట పెంచాలంటే ఐదారు సంవత్సరాలకు పైగా పడుతుందని చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు తోటను సందర్శించి తమకు పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

మొదలైన యల్లారమ్మ జాతర సందడి


కొండకర్ల యల్లారమ్మ పేరంటాలు

అచ్యుతాపురం: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కొండకర్ల యల్లారమ్మ జాతర మొదలైంది.కొత్త అమావాస్యకు మొదలయ్యే ఈ జాతర మూడు రోజుల పాటు కొనసాగనుంది.ఈ ఏడాది ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారుల సూచనల మేరకు జాతర నిర్వహిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో జాతర సందడి మొదలైంది.



ఆదర్శ పల్లె.. దామనాపల్లి

- ఐదేళ్లలో అనూహ్యంగా అభివృద్ధి
- గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాలు


దామనాపల్లిలో సచివాలయం


లింగవరం- సిగనాపల్లి తారురోడ్డు

దామనపల్లిలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు

పథకం	లబ్ధిదారులు	జమ అయిన నగదు
అమ్మఒడి	653	రూ. 2,81,16,145
వైఎస్సార్ రైతు భరోసా	454	రూ. 6,24,250
జగనన్న విద్యా దీవెన	90	రూ. 13,13,803
వైఎస్సార్ పింఛన్లు	758	రూ. 7,30,,93,250
వైఎస్సార్ ఆసరా	1165	రూ. 47,32,480
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	104	రూ. 21,81,069
వైఎస్సార్ చేయూత	384	రూ. 13,13,803


సిగనాపల్లిలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం


గూడెంకొత్తవీధి: గూడెంకొత్తవీధి మండలంలోని దామనాపల్లి పంచాయతీ అంటే ఒకప్పుడు కనీస సదుపాయాలకు దూరంగా ఉండే చిన్న కుగ్రామం పేరుకు పంచాయతీ కేంద్రం అయినా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈగ్రామం కనీస అభివృద్ధికి నోచుకోలేదు. ఈపంచాయతీ పరిధిలో 15 రెవెన్యూ గ్రామాలున్నాయి. జనాభా సుమారు ఐదువేలపైమాటే వైఎస్సార్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఐదేళ్లకాలంలో దామనాపల్లి పంచాయతీ రూపురేఖలే మారిపోయాయి. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతోపాటు సంక్షేమం అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించడంతో ఈగిరిపల్లె రూపు రేఖలే మారిపోయాయి.

ప్రగతి పథంలో పంచాయతీ

ఈ పంచాయతీలో 15 గ్రామాలుండగా దాదాపు ప్రతి గ్రామానికి సీసీరోడ్డు ఉంది. లింగవరంనుంచి సిగనాపల్లి గండెంపల్లి గ్రామాలకు 3.42కోట్ల వ్యయంతో తారురోడ్డు నిర్మాణం జరిగింది. కట్టుపల్లి ప్రధాన రహదారి నుంచి ఎస్ఆర్‌నగర్‌కు రూ.46 లక్షలతో తారురోడ్డు నిర్మాణం జరిగింది. దామనాపల్లి నుంచి దొడ్డికొండకు రూ. 43 లక్షలతో తారు రోడ్డు నిర్మించారు. మాడెం, జొన్నమామిడి, సిగనాపల్లి, ఎస్ఆర్‌నగర్, లింగవరం, లంకవీధి, కట్టుపల్లి గ్రామాల్లో రూ. 84లక్షల వ్యయంతో సీసీరోడ్ల నిర్మాణం జరిగింది.ఇవి కాక మిషన్‌కనెక్ట్ పాడేరు పథకంలో పలు గ్రామాలకు ప్రస్తుతం 1.50కోట్ల వ్యయంతో గ్రావెల్ రహదారుల నిర్మాణాలకు అవసరమైన చర్యలు చేపట్టారు. దామనాపల్లి పంచాయతీలో రూ.40లక్షల వ్యయంతో సచివాలయం నిర్మించారు.రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. ఆదర్శ పల్లెగా దామనాపల్లి పేరొందింది.

జిల్లాలోనే అత్యధికంగా పట్టాల పంపిణీ

అల్లూరి జిల్లాలోనే అత్యధికంగా గిరిజనులకు పట్టాలు పంపిణీ చేసిన ఘనత గూడెంకొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీకి దక్కింది. 932 పట్టాలను వైఎస్సార్‌ప్రభుత్వంలో రైతులు అందుకున్నారు.గత ప్రభుత్వంలో కేవలం 200 పింఛన్లు ఉండగా వైస్సార్‌ప్రభుత్వ హయాంలో 928 పింఛన్లు పంపిణీ జరిగింది. నాడు–నేడు కింద లింగవరం, కట్టుపల్లిలో పాఠశాలలో సుమారు రూ.80లక్షలతో పాఠశాలకు మరమ్మతు పనులు చేపట్టారు.


కట్టుపల్లి- భీమవరం వరకు నిర్మించిన సీసీ రోడ్డు

ఊహించని ప్రగతి



గత టీడీపీ ప్రభుత్వంలో పాలకులు మా పంచాయతీని కనీసం పట్టించుకోలేదు. జగనన్న ప్రభుత్వం పాలనలో మా పంచాయతీ అభివృద్ధికి ఆస్కారం ఏర్పడింది. అన్ని రంగాల్లోనూ మా పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోంది. పంచాయతీలోని శివారు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన జరిగింది.
– కుందేరి రామకృష్ణ, సర్పంచ్, దామనాపల్లి

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి



మునుపెన్నడూ లేని అభివృద్ధి మా పంచాయతీలో జరిగింది. దశాబ్దాల తరబడి వెంటాడిన రోడ్లు, తాగునీరు తదితర సమస్యలను జగనన్న ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పరిష్కరించింది. అన్ని ప్రాంతాల్లోను మౌలిక సదుపాయాలు దర్శనమిస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ గిరిజనులందరికీ న్యాయం జరిగింది.
– సాగిన సత్తిబాబు
ఎస్ఆర్‌నగర్ కాలనీ దామనాపల్లి పంచాయతీ

నేడు వైఎస్సార్‌సీపీ నేతల సమావేశం

పెదబయలు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కేడర్ సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్టు స్థానిక వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వంతాల ఆనందరావు తెలిపారు.అరకు అసెంబ్లీ పరిశీలకురాలు శోభ హైమావతి.అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తనూజరాణి, రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు మండల పార్టీ కేడర్ సమావేశానికి హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నిక ల్లో జగన్‌మోహన్ రెడ్డిని మళ్లి సీఎంను చేయడమే లక్ష్యంగా, అరకు, ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మేజారిటీతో గెలుపే లక్ష్యంగా పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేస్తారన్నారు. సమావేశాని కి మండల ఎంపీపీ, జెడ్పీటిసి, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ స్థాయి స్థాయి నాయకులు. సచివాలయం కన్వీనర్లు,గృహ సారదులు,పార్టీ కార్యకర్తలు,పార్టీ అభిమానులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా ఉగాది వేడుకలు


విద్యార్థులకు ఉగాది పచ్చడి అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ

చింతపల్లిరూరల్: స్థానిక డిగ్రీ కళాశాలలో సోమవారం ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసపాత్రుడు, కళాశాల సిబ్బంది పాల్గోన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


హుకుంపేటలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనుజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంలను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా కష్టపడాలని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రాంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సోమవా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఈ ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు, పొందిన లబ్ధి, చేపట్టిన అభివృద్ధి పనులపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కిల్లో రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంబిడి చిన్నబ్బి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రేఖపల్లి వలంటీర్ రాజీనామా


ఎంపీడీవో ఫణీంద్రరెడ్డికి రాజీనామ లేఖను అందజేస్తున్న వలంటీర్ దుర్గాప్రసాద్

వీఆర్ పురం: రేఖపల్లికి చెందిన వలంటీర్ కొల్లుబోయిన దుర్గాప్రసాద్ తన వలంటీర్ పోస్టుకు రాజీనామా చేశాడు. రాజీనామా లేఖను సోమవారం ఎంపీడీవో ఆర్.ఫణీంద్రరెడ్డికి అందచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో తన క్లస్టర్ పరిధిలో అందించిన సేవలు సంతృప్తి నిచ్చాయన్నారు. జగనన్నే మళ్లీ సీఎం అవుతారని, అప్పుడు రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తానని ఆయన చెప్పాడు.

శ్రీరామనవమి ఏర్పాట్లపై తహసీల్దార్ సమీక్ష


మాట్లాడుతున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్

వీఆర్ పురం: శ్రీరామగిరి సుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఈ నెల 17న నిర్వహించనున్న స్వామివారి కల్యాణ ఏర్పాట్లపై రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ వివిధ శాఖల అధుకారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కల్యాణాన్ని వీక్షించేందుకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది పరస్పర సహకారంతో కల్యాణమహోత్సం సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆలయ చైర్మెన్ రేవు బాలరాజు, ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు, ఆర్ఐ మడకం రామకృష్ణ, ఏఎస్ఐ రాధాకృష్ణ, సాయిబాబా, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ముంచంగిపుట్టు: జి.మాడుగుల సీఐ రమేష్, ఎస్ఐ రవీంద్ర, సిబ్బంది సోమవారంమండలంలోని జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలో ఒక ఇంటిపై దాడి చేసి 120 మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు చెప్పారు.

గురమంద ఆలయంలో అనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


విశ్వనాథుని ఆలయంలో పూజలు చేస్తున్న అనపర్తి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు

వై.రామవరం: మండలంలోని గురమంద విశ్వనాథున్ని, పూతిగుంట పరమేశ్వరున్ని సోమవారం అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు, వారికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో విశ్వనాథునికి అభిషేకం చేశారు. అనంతరం మండలంలోని పూతిగుంట పరమేశ్వరుని ఆలయంలో అభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు సందర్శించి అభిషేకాలు చేయించామన్నారు. భారీ మెజార్టీతో విజయం వరించిందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ తాను గెలవాలని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి, జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ పూజలు చేసినట్టు చెప్పారు. ఆలయ కమిటీ చైర్మన్ పల్లాల వెంకటరమణారెడ్డి, పూతి గుంట పరమేశ్వరిని ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు కలిమెల బాబూరావు, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, నాయకులు కనకరాజు, ఈశ్వరరావు, నాగిరెడ్డి, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారానికి చర్యలు


మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నాయకులు

అరకులోయ రూరల్: వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి తనుజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలుపునకు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల సూచనల మేరకు ఈనెల 10 నుంచి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు మండలంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధుల, కార్యకర్తలతో నాలుగు బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్థాయిలో మరింత ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికీ వెళ్లి వివరించనున్నట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ అరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలన్నారు. టీడీపీ ఇతరత్రా పార్టీలు చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఎంపీటీసీ సభ్యులు రాంచందర్, సత్రుగున్, నాయకులు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మా.. చల్లంగ చూడమ్మా


చోడవరం నూకాలమ్మ అమ్మవారి ఊరేగింపు సంబరంలో నృత్య ప్రదర్శన


నర్సీపట్నంలో అమ్మవారిని దర్శనానికి బారులు తీరిన భక్తులు


చోడవరంలోని విద్యుత్ దీపాలంకరణలో ఆలయం

చోడవరం: కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ జాతర కనులపండువగా సోమవారం జరిగింది. నాగ దేవతల నృత్యాలు.. పులివేషాల ప్రదర్శనలు, అమ్మవారి ఉత్సవ గరగల ఊరేగింపులో తీన్‌మార్ డప్పుల మోతలతో సంబ రం అంబరాన్నంటింది. ఉదయం నుంచి వేలాదిమంది భక్తుల అమ్మవారిని దర్శించుకునేందుకు తరలిరావడంతో చోడవరం నూకాలమ్మ దేవాలయం కిటకిటలాడింది. భక్తుల కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసింది. మరో పక్క మజ్జిగ, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేక విద్యుత్ సెట్ల తో అలంకరించడంతో సర్వాంగ సుందరంగా దర్శనమిచ్చింది. సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు సంబరం అంబరాన్నంటింది. అమ్మవారి ఆలయ నుంచి ప్రారంభమై న ఘటాల ఊరేగింపు గునిశెట్టి వారివీధి, యడ్లవీధి, దుడ్డువీధి మీదుగా పట్టణ పుర వీధుల్లో సాగింది. ఈ ఊరేగింపు సంబరం చూసేందుకు పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో రోడ్లన్నీ కిటకిటలాడాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బారులు తీరిన భక్తులు

నర్సీపట్నం: నూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అబిద్‌సెంటర్‌లోని అమ్మవారి దేవాలయం వద్ద భక్తులు వేకువజాము నుంచి బారులు తీరారు. సాయంత్రం వరకు ఆలయం వద్ద రద్దీ తగ్గలేదు. ఆలయ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, అధికారులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణ వాసుల ఆరాధ్యదైవం నూకాంబిక పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. దళితవాడ నుంచి అమ్మవారి ఘటాలు డీసీసీబీ మాజీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు ఇంటికి చేరుకున్నాయి. సన్యాసిపాత్రుడు కుటుంబ సభ్యులు ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి అమ్మవారి గరగలు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నాయి. పూజారిని ఊయలలో ఊపి గరగలను అమ్మవారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేశా రు. ఎండ బారిన పడకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సీపట్నం, బలిఘట్ట, పెదబొడ్డేపల్లి ప్రజలు పండగను ఘనంగా జరుపుకున్నారు.

ఆకట్టుకున్న జిల్లా స్థాయి మహిళల కోలాట పోటీలు

దేవరాపల్లి: కొత్త అమావాస్యను పురస్కరించుకుని గ్రామ గ్రామాన నూకాంబిక అమ్మవారి పండగను సోమవారం ఘనంగా నిర్వహించారు. మామిడిపల్లిలో నూకాలమ్మ తల్లిని అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు. తొలుత ఆయనకు జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ కర్రి సూరినాయుడు, ఉప సర్పంచ్ చల్లా సుధాకర్, పూడి కృష్ణంనాయుడు, నెక్కెళ్ల దేముడుబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు తదితర గ్రామ పెద్దలు, మహిళల కోలాట ప్రదర్శనల నడుమ ఘన స్వాగతం పలికారు. జిల్లా స్థాయి మహిళల కోలాట పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేవరాపల్లి, ఎం. అలమండ, ఎ. కొత్తపల్లి, కాశీపురం, తెనుగుపూడి, గరిశింగి, బేతపూడి తదితర గ్రామాల్లో ఈ వేడుక ఘనంగా నిర్వహించారు.

ఓటు హక్కుపై అవగాహన


పాతకోటలో స్థానికులతో మాట్లాడుతున్న గుర్తేడు ఎస్ఐ సాయికుమార్


చింతపల్లిలో తహసీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

వై.రామవరం: రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మండలంలోని గుర్తేడు పోలీసు స్టేషన్ ఎస్ఐ పి.సాయికుమార్ సూచించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిధిలోని మండల ఎగువప్రాంతం పాతకోటలో సోమవారం ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతు మారేడుమిల్లి సీఐ ఆర్.భీమరాజు ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నిర్భయంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని పోలింగు బూత్‌ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

చింతపల్లిరూరల్: ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన ఓటు హక్కు తప్పనిసరిగా అందరు వినియోగించుకోవాలని తహసీల్దార్ టి.రామకృష్ణ అన్నారు. మండలంలో అన్నవరం వారపు సంతలో ఓటు హక్కు పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిది, అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ నెల 15వ తేదీ లోగా ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీను, అంగన్‌వాడీ, వెలుగు సిబ్బంది, టీచింగ్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రేతపై కేసు నమోదు

బుచ్చెయ్యపేట: వడ్డాదిలో మద్యం విక్రేతపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి. ఈశ్వరరావు తెలిపారు. సోమవారం తమ సిబ్బందితో దాడి చేసి మద్యం అమ్ము తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని నుంచి 20 మద్యం సీసా లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.

భక్తిశ్రద్ధలతో కొత్త అమావాస్య వేడుకలు

నక్కపల్లి: కొత్త అమావాస్య పండగను ప్రజలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి తెల్లవార్లు వివిధ గ్రామాల్లో అమ్మవారి ఘటాలతో జాతర నిర్వహించారు. తెల్లవార్లు ప్రజానీకమంతా మేల్కొని జాగరణలో పాల్గొన్నారు. కోలాటాలు, శక్తివేషాలు, నేల డాన్సులు, తప్పెట గుళ్లు, తీన్మార్ డాన్సులతో గ్రామాల్లో సందడి నెలకొంది. దేవవరం, గొడిచర్ల, చినదొడ్డిగల్లు, నక్కపల్లి, ఉద్దండపురం, నెల్లిపూడి, చినతీనార్ల, కాగిత, తదితర గ్రామాల్లో నూకాలమ్మ పండగ, కొత్త అమావాస్య వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం ఉదయం గ్రామాల్లో అమ్మవారి ఆలయాలకు వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకుని కానుకలు మొక్కుబడులు సమర్పించుకున్నారు. ఆలయాల వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. భక్తులకు ప్రసాదాలను, మజ్జిగ, మంచినీరు సరఫరా చేశారు.

కోటవురట్ల: కొత్త అమావాస్య పండుగను సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కైలాసపట్నంలో నూకాంబిక అమ్మవారి ఆలయాన్ని ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు.